మెరుగైన వైద్యం అందించాలి

ఎదులాపురం, జూన్ 21 : పున రావాస కేంద్రంలోకి వచ్చే వారికి సరైన సౌకర్యాలతో పాటు మెరుగైన వైద్యం అందించాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీచర్ కాలనీలో గల డావ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం శ్రీధర్ సందర్శించారు. మద్య పానం, మత్తు పదార్థాల పునరా వస (డావ్) కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ చికిత్సకోసం వచ్చిన రోగులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. పలు రికార్డులను పరిశీలించి లోటుపాట్లు ఉన్న వాటిని వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించాల న్నారు. ఆయన వెంట రిమ్స్ సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

నిందితుడికి రెండేళ్ల జైలు, జరిమానా

నిర్మల్ చైన్‌గేట్, జూన్, 21: అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తికి రెండేళ్ల జైలుతో పాటు జరిమానా విధిం చినట్లు కోర్టుల సమన్వయ అధికారి సక్రియా నాయక్ తెలి పారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా పట్టణానికి చెందిన మహిళ తన సోదరున్ని చూసేందుకు 26-10-2020న మహాలింగ గ్రామానికి వెళ్లి తిరిగి మరుసటి రోజు 27-10-2020న భైంసాకు వచ్చేందుకు బస్టాండ్‌లో ఆటో ఎక్కింది. మహాలింగి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కాండ్రే బాలాజి (35) ఇతర ప్యాసింజర్లను ఎక్కించుకోకుండా మంజరి గుట్ట వైపు తీసుకువెళ్తుండగా మహిళకు అనుమానం వచ్చి ఆటో నుంచి కిందకు దూకడంతో మహిళకు గాయాలయ్యాయి. ఆటో నుంచి ఎందుకు దూకావు అని మహిళపై కర్రతో దాడి చేసి తన లైంగిక కోరిక తీర్చాలని బలవంతం చేసేందుకు ప్రయత్నించాడు. నాకు గాయాలై రక్తం కారుతోందని విడిచి పెట్టాలని వేడుకుంది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపి వేస్తానని చెప్పకపోతే ఆసుపత్రికి తీసుకువెళ్తానని బెదిరిం చాడు. నిందితుడు మహిళను భైంసా దవాఖానాకు చికిత్స నిమిత్తం తీసుకువెళ్లాడు. బాధితురాలు తన సోదరు డికి చెప్ప డంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ పులి పున్నంచందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. రమణారావు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా నేరం రుజువు కావడంతో నిర్మల్ సబ్ కోర్టు న్యాయ మూర్తి కె. రాధిక శుక్రవారం నేరస్తుడైన బాలా జికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చింది.

నేడు విద్యుత్‌కు అంతరాయం

బోథ్, జూన్ 21 : మండలంలోని బోథ్, పొచ్చెర, సోనాల సబ్ స్టేషన్‌ల మరమ్మతుల వలన శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రామకృష్ణ, సబ్ ఇంజినీర్ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెక్కు అందజేత

తానూర్, జూన్ 21 : ఎల్వత్ గ్రామానికి చెందిన రాంజీ రావ్‌పటేల్ అనే వ్యవసాయ కూలీ వారం రోజుల క్రితం పిడు గుపాటుతో మృతి చెందాడు. శుక్రవారం మోహన్‌రావ్‌పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్తే మోహన్‌రావ్‌పటేల్ రాంజీరావ్‌పటేల్ భార్య రేఖకు రూ.10 వేల చెక్కును అందజేశారు. కార్యక్ర మంలో ముథోల్ మాజీ ఎంపీపీ సుభాష్‌పటేల్, బీజేపీ నాయ కుడు రమేశ్‌పటేల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ముందుకెళ్లాం

మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

సోన్, జూన్ 21 : ఐదు సంవత్సరాలు మీ అందరి సహకారంతో ముందుకెళ్లామని నిర్మల్ జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం నిర్మల్ మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి జడ్పీచైర్‌పర్సన్ హాజరై మాట్లా డారు. ప్రతి గ్రామంలో 99.99 శాతం అన్ని పనులతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎంఈవో శంకర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనందున విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న నిర్మల్ జడ్పీచైర్‌పర్సన్ విజయలక్ష్మి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముందుగా సమావేశంలోని ఎజెండాలోని అంశాలను చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్, వివిధ శాఖల అధికా రులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, జూన్ 21 : శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవి ద్యాలయం, ఉద్యాన పాలిటెక్నిక్ ఆదిలాబా ద్‌లో డిప్లామా కోర్సులో 2024-25లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ మురళి ఒక ప్రకటనలో తెలి పారు. డిప్లామా కోర్సులో 40 సీట్లలో ప్రవే శాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వయోప రితి 15-22 సంవత్సరాలు ఉండాలన్నారు. రెండు సంవత్సరాల వరకు కోర్సు ఉంటుం దన్నారు. ఇంగ్లిష్ పదో తరగతి , తెలంగాణ పాలీసెట్‌లో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తులకు అర్హులన్నారు. ఇంటర్ ఫెయిల్ అయినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆప్‌లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పిం చాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 15 నుంచి ప్రారంభం కాగా 15 జూలైన సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాల్సి ఉం టుందని తెలిపారు. ఇతర వివరాలకు వైబ్ సైట్ https://www. skltshiu.ac. in లో చూడాలని సూచించారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

ఎదులాపురం,జూన్21: ఆదిలాబాద్ వన్ టౌన్‌లో పోస్టింగ్‌కాగా.. ఐటీ కోర్ అంటాచ్‌గా పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ షేక్.మురాద్ అలీని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పట్టణం లోని రిక్షకాలనీలో భూ వివాద విషయంలో మున్సిపల్ సిబ్బంది విధులకు ఆటంకం కలి గించారు. అలాగే భయభ్రాంతులకు గురి చేశారు.దీంతో మున్సిపల్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్‌లో హెడ్‌కానిస్టే బుల్ షేక్.మురాద్ అలీపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు విచా రణ జరిపిన ఉన్నతాధికారులు హెడ్‌కానిస్టే బుల్‌ను సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

చదువులో రాణించి.. పీహెచ్‌డీ పట్టా పొంది..

దస్తురాబాద్,జూన్ 21 : మండలం లోని గొడిసేర్యాల గ్రామానికి చెందిన రత్నాల సుధారాణి వ్యవసాయ రంగంలో బాపట్లలో పీహెచ్‌డీ పట్టా అందుకుంది. ప్రొ.జయశంకర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్, డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళా శాల, ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యా లయంలో తన విద్యా అభ్యాసన్ని పూర్తి చేసింది. వ్యవసాయ కుటుంబం పుట్టిన

పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న సుధారాణి

ఆమె పరిశోధన అంశం మట్టి లేకుండా నీళ్లలో మొక్కలను పెంచే విధానంలో పరిశోధన చేసి ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, డేర్ సెక్రటరీ డాక్టర్ హిమాన్షు పటక్, వైస్ చాన్సలర్ డా.శారద దేవి చేతుల మీదుగా ఈ పట్టాను ఆమె తీసుకుంది. ప్రస్తుతం ఆమె అసిస్టెంట్ ప్రోఫెసర్‌గా కరీంనగర్‌లోని ఎంజేపీ టీబీసీడబ్ల్యూర్ ఈఐఎస్‌లో విధులు నిర్వహిస్తున్నది.

కొడుకును చంపిన వారిని పట్టుకోవాలి

-సెల్ టవరెక్కిన తండ్రి

ఉట్నూర్, జూన్ 21 : తన కొడు కు మరణానికి కారణమైన వారిని పట్టుకోవాలని కోరుతూ ఓ తండ్రి సెల్ టవర్ ఎక్కిన ఘటన శుక్ర వారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని అంగడిబ జార్ వద్ద జరిగింది. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, ఎస్ఐ మనో హర్ వివరాల ప్రకారం..మూడు రోజుల క్రితం మండల కేంద్రంలోని పాత ఉట్నూర్‌కు చెందిన రాథోడ్ గోపాల్‌తో పాటు ఇంట్లో వాళ్లంతా పనికివెళ్లి ఇంటికి వచ్చేసరికి వారి కుమారుడు సాయికుమార్ కనిపిం చలేదు. ఎంత వెతికినా దొరకకపో వడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు గాలించారు. గురువారం సాయంత్రం స్థానిక గోపయ్య చెరువులో బాలుడి మృత దేహం లభ్యమైంది. బాలుడి మృతిపై పోలీసులు విచారణ చేప ట్టారు. తన కుమారుడిని హత్య చేసిన వారిని పోలీసులు పట్టుకోలే

సెల్ టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న తండ్రి

నందుకు నిరసనగా రాథోడ్ గోపాల్ టవర్ ఎక్కాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఎస్ఐ మనోహర్, డీఎస్పీ నగేందర్ అక్క డికి చేరుకొని సముదాయించినా వినలేదు. మూడు గంటల పాటు టవర్‌పైనే ఉన్నాడు. చివరికి నచ్చజె ప్పడంతో దిగివచ్చాడు. వివిధ కార ణాలతో గతంలోనూ గోపాల్ మూడుసార్లు టవర్ ఎక్కాడని పోలీ సులు తెలిపారు. బాలుడి మృతిపై విచారణ చేపడుతున్నామని డీఎస్పీ తెలిపారు.

సినీ ఫక్కీలో దొంగతనం

ఎదులాపురం, జూన్ 21 : ఆదిలాబాద్ పట్టణంలోని ఓ నగల షాపులో శుక్రవారం ముగ్గురు కిలాడి మహిళా దొంగలు వెండి పట్టీల చోరీకి పాల్పడారు. వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 11 గంట లకు ముగ్గురు మహిళలు దేవిచంద్‌చౌక్ సమీపంలోని శ్రీ గణేశ్ నగల దుకాణానికి వచ్చారు. అందులో ఒక మహిళ వెండి కాళ్ల పట్టీలు చూపించామని అడిగింది. షాపు యజమాని పట్టీలు చూపించారు. ఈ క్రమంలో ముగ్గురు మహిళల నుంచి ఒకరు పట్టీలు పరిశీలిస్తున్నట్లు నటించారు. మరో మహిళ పట్టిని చూస్తూ నటిస్తు కింద పడే సింది. తర్వాత మరో మహిళ కిందపడేసిన పట్టీలను చీరలో దాచుకుంది. అ తర్వాత ఇక్కడ వెండి పట్టీలు నచ్చడం లేదని మరో షాపుకు వెళ్తామని బయటకు వచ్చారు. అ త ర్వాత పట్టీలు దొంగతనమైనట్లు షాపు యజ మాని కాంటోజి వంశీ కృషి వన్ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి సీసీ పుటే జీలు పరిశీలించిన తర్వాత మహిళలు చేసిన దొంగతనం బయట పడింది. వీటి విలువ రూ.60వేల వరకు ఉటుందని ఫిర్యాదుల పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

వేతనాలు చెల్లించాలి | రిమ్స్ ఎదుట స్టాఫ్ నర్సుల నిరసన

రిమ్స్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్టాఫ్‌నర్సులు

ఎదులాపురం, జూన్ 21: తమకు మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ దవాఖాన ఓపీ ఎదుట స్టాఫ్ నర్సులు నిరసన తెలిపారు. ఫిబ్రవరిలో తాము విధుల్లో చేరినప్పటికీ ఇప్పటి వరకు వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలన్నారు. అనం తరం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు.

నల్ల దుస్తులు ధరించి జూడాల నిరసన

నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు

ఎదులాపురం, జూన్ 21: తమ న్యాయ మైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి వినతి పత్రం అందించినా స్పందించడంలే దని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జూనియర్ డాక్టర్లు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా రిమ్స్ ఎదుట శుక్రవారం నల్ల దుస్తులు ధరించి నిరసన తెలి పారు. సమస్యల పరిష్కారానికి ఇదివరకే రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చి మూడు రోజులయింద న్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధులు నిర్వ ర్తిస్తూనే నిరసనలు కొనసాగించారు. ఈ నెల 24లో తేదీలోగా సమస్యలు పరిష్కరించ లేదంటే సమ్మెకు వెళ్తామని స్పష్టంచేశారు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నార్నూర్, జూన్ 21 : మండలంలోని శేకు గూడ గ్రామ సమీపంలో శుక్రవారం ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలపై బైక్ ఆదుపు తప్పడంతో మహిళ కిందపడి మృతి చెందిన ట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు..పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్ర లోని చంద్రపూర్ జిల్లా, కోర్సాన తాలుక నందపటార్‌కు చెందిన డోర్‌కండే సునీత, రవి మండల కేంద్రంలోని మైనుబాబా దర్గాకు దర్శనం కోసం వచ్చారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో బైక్ పై బయలుదే రారు. మధ్యాహ్న సమయంలో వర్షం కురు స్తున్న తరుణంలో ప్రధాన రహదారిపై ఏర్పా డిన గుంతను తప్పించుకునే ప్రయత్నంలో వెనుక ఉన్న సునీత ఒక్కొసారిగా రోడ్డుపై కిందపడింది. తలకు బలమైన గాయాలు కావ డంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృత్యు దేహాన్ని పోస్టమార్టం నిమిత్తం 108అంబులె న్స్‌కు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లమని అంబు లెన్స్ సిబ్బంది చెప్పడంతో 108అంబులెన్స్ సేవలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో నార్నూర్ సీఐ రహీం పాషా,ఎస్ఐ మహేశ్ ప్రత్యేక చొరవ తీసుకుని అంబులెన్స్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉట్నూ ర్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కలెక్టరేట్‌లో వివిధ పోస్టులకు కౌన్సెలింగ్

ఎదులాపురం, జూన్ 21 : జిల్లా వైద్యాశా ఖలో వివిధ పోస్టులకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజర్షి షా అ భ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వైద్య ధికారులు(5),ఫార్మసిస్ట్(3),స్టాఫ్‌నర్స(27), ఏఎన్ఎం(13),రేడియోగ్రాఫర్(1), సైకియ ట్రిస్ట్(1), ఫిజియోథె రపిస్ట్(1) వీసీసీ ఎం(1),మెడికల్ ఆఫిసర్ ఆయుష్(1)లకు సంబంధించిన పోస్టులకు డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్‌తో కలిసి కౌన్సిలింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ ఎస్ ఉట్నూర్ డాక్టర్ ఉపేందర్, ఎస్సీ సం క్షే మ అధికారి భగత్ సునీత కుమారి, కార్యాల యం సూపరింటెండెంట్ గోపి ఉన్నారు.

పసిడి-వెండి జిగేల్

- ఒక్కరోజే రూ.810 పెరిగిన తులం బంగారం
- 1,500 ఎగిసిన కిలో వెండి రేటు

న్యూఢిల్లీ, జూన్ 21: బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. శుక్ర వారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ పుత్తడి రేటు రూ.810 పుంజుకొని రూ.73,250ని చేరింది. 22 క్యారెట్ ధర రూ.750 అందుకుని రూ.67,150గా నమో దైంది. వరుసగా 4 రోజులు స్థిరంగా లేదా పడిపోతూ వచ్చిన పసిడి విలువ.. గురు వారం కూడా పెరిగిన విషయం తెలిసిందే. ఇక వెండి ధర మరో రూ.1,500 ఎగబాకింది. కిలో 94,000 పలుకుతున్నది. క్రితం రోజు కూడా రూ.1,500 ఎగిసిన సంగతి విదితమే. ఢిల్లీలోనూ 24 క్యారెట్ బంగారం రూ.73,350గా, కిలో వెండి రూ.93,700గా ఉన్నది. ఈ ఒక్కరోజే రూ.800, రూ.1,400 చొప్పున ఎగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. కొమెక్స్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర ఒకేసారి 28 డాలర్లు పెరిగి 2,360 డాలర్లు పలికింది. ఔన్సు వెండి 30.40 డాలర్లుగా ఉన్నది.

జీఎస్టీ స్లాబులు తగ్గాలి: జీటీఆర్ఐ

న్యూఢిల్లీ, జూన్ 21: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్లాబుల సంఖ్యను తగ్గిం చాలని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీ షియేటివ్ (జీటీఆర్ఐ) కేంద్ర ప్రభుత్వానికి, జీఎస్టీ మండలికి శుక్రవారం సూచించింది. శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్య క్షతన జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం జరుగ నున్నది. ఈ క్రమంలోనే జీఎస్టీ మినహా యింపు పరిమితిని రూ.1.5 కోట్ల వార్షిక టర్నోవర్‌దాకా ఉన్న అన్ని సంస్థలకు పెంచా లని కూడా జీటీఆర్ఐ కోరింది. ప్రస్తుతం ఇది రూ.40 లక్షలుగానే ఉన్నది. పరిమితిని పెంచితే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు లబ్ధి చేకూరుతుందని, ఉద్యోగ-ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జీటీఆర్ఐ ఈ సందర్భంగా చెప్పుకొ చ్చింది. ఇక రాష్ట్రాలవారీ రిజిస్ట్రేష న్లను దూరం పెట్టాలన్నది. కాగా, శనివారం భేటీలో ఆన్‌లైన్ గేమిం గ్‌పై పన్ను వేయడంతోపాటు, ఎరు వులపై పన్నును తగ్గించాలన్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులపై చర్చ జరిగే వీలున్నది. ప్రస్తుతం ఎరువులపై 5 శాతం జీఎస్టీ పడుతున్నది. సల్ఫ్యూరిక్ యాసిడ్, అమ్మోనియా తదితర ముడి సరకులపై 18 శాతం వర్తిస్తున్నది. జీఎస్టీలో ఇప్పుడు 5, 12, 18, 28 శాతం స్లాబులున్న విషయం తెలిసిందే. మరోవైపు జీఎస్టీ రేటుపై హేతుబద్ధ కమిటీ ఏర్పాటైంది. బీహార్ ఉప ముఖ్య మంత్రి సామ్రాట్ చౌధరి కన్వీనర్‌గా నియమి తులయ్యారు.

యులిప్‌లు పెట్టుబడులు కావు

- బీమా రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ

న్యూఢిల్లీ, జూన్ 21: యునిట్ లింక్డ్ బీమా ప్లాన్ల(యులిప్)ను పెట్టుబడి పథకాలుగా ప్రచారం చేయవద్దని బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ బీమా సంస్థలకు సూచించింది. యులిప్‌లను పెట్టుబడి పథకా లుగా బీమా సంస్థలు ఇటీవల కాలంలో ప్రచారం చేస్తున్నాయని, ఇది సరైనది కాదని శుక్రవారం జారీ చేసిన సర్క్యూలర్‌లో పేర్కొంది. మార్కెట్-లింక్డ్ ఇన్సూరెన్స్ పాల సీలు సాంప్రదాయ ఎండోమెంట్ పాలసీల కంటే భిన్నంగా ఉన్నాయని, ఇవి రిస్క్‌లను కలిగివుంటాయని బీమా సంస్థలు ప్రత్యేకంగా పేర్కొనాలని సూచించింది. అదేవిధంగా బోన స్‌తో కూడిన ఎండోమెంట్ పాలసీల బెనిఫి ట్‌లో బోనస్‌లకు గ్యారెంటీ లేదని ముందు గానే చెప్పాలని సూచించింది. అన్ని ప్రకట నలు బీమా పాలసీకి, యాన్యుటీ ప్రొడక్ట్‌కు సంబంధించినవి మాత్రమే ప్రచారం చేయా లని పేర్కొంది.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.6,959.29 కోట్ల డివిడెండ్ చెక్‌ను అందజేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ ఎస్బీఐ చైర్మన్ దినేశ్ కుమార్ ఖారా

ఆర్థిక అసమానతలు తగ్గవు!

రాయిటర్స్ పోల్‌లో 84 శాతం ఆర్థికవేత్తల అభిప్రాయమిదే

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలం గాణ): రానున్న ఐదేండ్లలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడమే తన లక్ష్యమని లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఊదరగొట్టారు. భారత్ మెరుగైన వృద్ధిరేటుతో దూసుకుపోతున్నదని కేంద్రప్రభుత్వ ఏజెన్సీలూ గతకొంతకాలంగా ప్రచారం చేస్తున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్స రంలో ఆర్థిక వృద్ధి 8 శాతం వరకు ఉన్నట్టు కేంద్రం ప్రకటించింది. అయితే, ఎవరెన్ని చెప్పినప్పటికీ, దేశంలో ఆర్థిక అసమానతలు మాత్రం తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆర్థిక నిపుణులు, మేధావులు తేల్చిచెప్తున్నారు. స్టాక్‌మార్కెట్ల సూచీలు, జీడీపీ వృద్ధిరేటును చూసి పేదలు, మధ్యతరగతి వర్గాలకు లాభం చేకూరుతుందని అనుకొంటే అది పొరపాటే నని చెబుతున్నారు. రానున్న ఐదేండ్ల మోదీ ప్రభుత్వ హయాంలో పేదలకు కొత్తగా ఒరగ బోయేది ఏమీ ఉండబోదని స్పష్టం చేస్తు న్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో.. ఇప్పటికీ 80 కోట్ల మందికి ఉచిత బియ్యం సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తు న్నారు. ఈ మేరకు అంతర్జాతీయ పత్రిక 'రా



యిటర్స్' సంస్థ మే 15-జూన్ 18 మధ్య నిర్వహించిన పోల్‌లో వెల్లడైంది. పోల్‌లో పాల్గొన్న మొత్తం 51 మంది ఆర్థికవేత్తల్లో .. ఏకంగా 43 మంది రానున్న ఐదేండ్లలో మోదీ హయాంలో దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గే అవకాశమే లేదని, పేదల కష్టాలు తీరబో వని తేల్చిచెప్పడం గమనార్హం.

మెజారిటీ తగ్గడానికి కారణం ఇదే

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ సీట్లు రాకపోవడానికి కారణాలను కూడా ఆర్థికవేత్తలు విశ్లేషించారు. దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, పెచ్చరిల్లిన నిరుద్యోగమే దీనికి కారణంగా వివరించారు. 2047లోగా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తానని ప్రధాని అంటున్నారని, అయితే, నైపుణ్యం కలిగిన మానవ వనరు లను పెంచడం, నిరుద్యోగాన్ని రూపుమా పడం, సమ్మిళిత వృద్ధితోనే ఇది సాధ్యమౌతుం దని ఆర్థిక నిపుణులు సూచించారు. దేశ ఆర్థిక ప్రగతికి నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిం దని పోల్‌లో పాల్గొన్న 90 శాతం మంది అభి ప్రాయపడ్డారు.

ధనికులు మరింత సంపన్నులుగా..

ప్రస్తుత ప్రభుత్వం తీసుకొస్తున్న విధానపరమైన నిర్ణయాలతో మధ్యతర గతి వర్గాల నడ్డివిరుగుతున్నది. ఉచి తాల కోసం పేదలు ప్రభుత్వంపై పూర్తిగా ఆధారపడే దుస్థితి దాపురిం చింది. అయితే, ప్రభుత్వ ప్రోత్సాహ కాలు, చేయూతతో ధనికులు మరింత సంపన్నులుగా మారుతున్నారు.

- సాయిబాల్‌కర్, ప్రొఫెసర్, సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ సోషల్ సైన్సెస్

బడ్జెట్‌లో రోబో ట్యాక్స్?

ప్రతిపాదనను పరిశీలిస్తున్న కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 21: రాబోయే బడ్జెట్‌లో కొత్తగా 'రోబో ట్యాక్స్'ను కేంద్ర ప్రభుత్వం తీసుకురానుందా? అంటే అవుననే సమాధా నాలే వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ మేరకు ప్రతిపాదన వచ్చినట్టు తెలుస్తుండగా, దీన్ని అమల్లోకి తెచ్చే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తు న్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను పూర్తిస్థాయి బడ్జెట్‌ను వచ్చే నెల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారు. దీంతో వృద్ధిరేటు, ఉద్యోగ కల్పన, ఆర్థిక విధానాలు, పెట్టుబడులు, రుణ భారం, ఆహార ద్రవ్యో ల్బణం వంటి ప్రధానాంశాలపై ఆయా రంగాల పెద్దలతో, ఆర్థిక నిపుణులతో మంత్రి సమావే శాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే 'రోబో ట్యాక్స్' పరిశీలన తెరపైకి వచ్చింది.

ఏమిటిది?

కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావంతో ఇటీ వలికాలంలో ఉద్యోగాలు పెద్ద ఎత్తున పోతు న్నాయి. బడా కార్పొరేట్ సంస్థలన్నీ మానవ శక్తికి బదులుగా రోబో ఆధారిత శక్తిపై దృష్టి సారిస్తున్న ఫలితమే ఇదంతా. దీంతో ఏఐ కార ణంగా కొలువుల్ని కోల్పోయినవారిలో నైపుణ్యం పెంచేందుకు, అందుకయ్యే ఖర్చు లకు నిధుల సమీకరణ కోసం ఓ ఆర్థికవేత్త నుంచి వచ్చినదే ఈ 'రోబో ట్యాక్స్' ప్రతిపా దన. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పేపర్‌కు అనుగుణంగానే దీన్ని ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. ఏఐ రాకతో లాభాలున్నా.. భారీగా ఉద్యోగాలు పోతాయని, చాలామందికి ఇది బాధాకరమని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అందుకే నైపుణ్యాభివృద్ధి, నిరుద్యోగ బీమా కవరేజీ, వేతన బీమాలతోపాటు ప్రస్తుత కార్పొరేట్ ట్యాక్స్ వ్యవస్థల్ని పునఃసమీక్షించా లని ఐఎంఎఫ్ ప్రపంచ దేశాలకు సలహా కూడా ఇచ్చింది. ఇక అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐతో పెద్ద ముప్పే పొంచి ఉన్నదని ఐఎంఎఫ్ తొలి డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ కూడా హెచ్చరించినది తెలిసిందే.

వ్యవసాయానికి పెద్దపీట వేయాలి

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో శుక్ర వారం జరిపిన ముందస్తు బడ్జెట్ చర్చల్లో వ